18 సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 30 డిసెంబర్ 2024
పేజీలు : 10

## అయ్యప్ప మహపడిపూజలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 29): మహేశ్వరం మండలంలోని పెండ్యాల్ గ్రామంలో ఆదివారం అయ్యప్ప స్వామి మహపడి పూజ, ఇరుముడి పూజ ఘనంగా నిర్వహించారు. పూజలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంత్రి సంద్యా రాజేష్ అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అంబయ్య యాదవ్, రాజు నాయక్, వెంకటేశ్వర రెడ్డి, పాండు యాదవ్, నవీన్, థామస్‌రెడ్డి, లింగం, తదితరులు పాల్గొన్నారు.

## పిరమిడ్‌లో అట్టహాసంగా కొనసాగుతున్న ధ్యాన మహాయాగం

- వేలాదిగా తరలివస్తున్న ధ్యానులు, ధ్యాన గురువులు, సందర్శకులు, పిరమిడ్ మాస్టర్లు
- ధ్యాన, సాంస్కృతిక కార్యక్రమాలతో ఓలలాడుతున్న ధ్యానులు, ధ్యానగురువులు



6 లో

### నిద్రిస్తున్న నిఘా వ్యవస్థ

# రెచ్చిపోతున్న పేకాట రాయుళ్లు

- పట్టపగలు పోలీస్ స్టేషన్ పక్కనే జోరుగా పేకాట
- పర్యవేక్షణ లోపంతో మండలంలో జోరుగా కొనసాగుతున్న పేకాట
- పేకాటతో పచ్చని సంసారాలు చిన్నా భిన్నం
- పేకాట అరికట్టడంలో పోలీసులు అధికారులు విఫలం
- ఇప్పటికైనా పేకాటరాయుళ్లపై చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు





కుల్కచర్ల మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): అరికట్టవలసిన అధికారులు అండగా ఉండటంతో యదేచ్ఛగా పేకాట కొనసాగుతుంది. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో పట్టా పగలు పేకాట ఆడుతున్నా పోలీసులు ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పోలీసులకు తెలిసే ఈ వ్యవహారం కోనసాగుతుందేమో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక్కడి యువకులు పేకాటతో తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జోరుగా పేకాట బెట్టింగులు కడుతున్నారు. సమాజంలో పేరు మోసిన వ్యక్తులు యువకులతో కలిసి జోరుగా పేకాట ఆడుతున్నా అటు వైపు కన్నెతి చూసే అధికారులు కరువయ్యారనే చెప్పవుచ్చు. మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని గ్రామాలలో యథేచ్ఛగా పేకాట ఆడుతూ యువకులు చెడువ్యసనాలకు బానిసలై పచ్చని సంసారంలో చిచ్చు పెట్టుకుంటున్నారు. పేకాటను ప్రభుత్వం నిషేధించినగాని గ్రామీణ ప్రాంతంలో పేకాట కొనసాగుతూనే ఉంది. గ్రామలలో నిత్యం జల్సారాయుళ్లు మందేస్తూ చిందేస్తూ పేకాట ఆడుతున్నారు. కొంతమంది పెద్ద మనుషులు గ్రామాలలోని యువకులకు మద్యం రుచి చూపించి పేకాట ముగ్గులోకి దించుతున్నారు. గ్రామాలలో సిండికేట్‌గా మారి యువకుల చేత లక్షలాది రూపాయలు బెట్టింగ్ కట్టిస్తున్నారు. ఈ వ్యవహారం అంతా అధికారుల అండతోనే జరుగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో, కొంతమంది ఇళ్లలో పేకాట ఆడుతున్నారు. ముఖ్యంగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ప్రక్కనే నూతన సంవత్సరానికి పేకాట బెట్టింగ్ కొనసాగుతున్నాయనియ విశ్వనీయ సమాచారం. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధి కారులు ప్రజాప్రతినిధులు స్పందించి పేకాట స్థావరాలపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### ఏకశిలానగర్ వెంచర్‌లో

# మోసాల మాయాజాలం

**- రద్దయిన లేఅవుట్లలో బ్రోకర్ల హవా**

**- పేదల కలలపై నీళ్లు చల్లుతున్న రియల్ ఎస్టేట్ మాఫియా**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 29): సొంతింటి కల సాకారం చేసుకోవాలనుకునే పేదలు రద్దయిన వెంచర్లలో మోసపోతున్నారు. నారపల్లి, పోచారం, అన్నోజిగూడ, ఇస్మాయిల్‌ఖాన్‌గూడ ప్రాంతాల్లో అక్రమ లావాదేవీలు కొనసాగుతుండటంతో వేలాది మంది ఆర్థికంగా నష్టపోతున్నారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్లు మాత్రం లాభాల వేటలో మునిగిపోయి సామాన్యులను మోసగిస్తుండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఏకశిలానగర్ వెంచర్: లే అవుట్ రద్దు, కోర్టు విచారణలు...

కోర్రెముల్ పరిధిలోని సర్వే నెంబర్లు 739-749లో ఏర్పాటైన ఏకశిలానగర్ వెంచర్ 2006లోనే రద్దయింది. కోర్టు విచారణలో ఈ లేఅవుట్‌ను అక్రమంగా తేల్చి ఎల్ఆర్ఎస్, ఇంటి అనుమతులను నిలిపివేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ, రియల్ ఎస్టేట్ మాఫియా ఇప్పటికీ లావాదేవీలను కొనసాగిస్తోంది. ప్రజల భూములు... బ్రోకర్ల మోసాలు:

జీపీఏ పేరుతో తక్కువ భూమిని కొనుగోలు చేసి ఎక్కువ భూమిని లేఅవుట్‌గా చూపి విక్రయాలు చేసిన బ్రోకర్లు కోట్లు సంపాదిస్తున్నారు. కొనుగోలుదారులు తమ సంపాదన మొత్తాన్ని కోల్పోతూ తీవ్రంగా నష్టపోతున్నారు. మిగతా 3లో

### ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు

## ఈనెల 31 తుది గడువు

**– ఆమనగల్లు ఎంపిడిఓ కుసుమమాధూరి**



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 29): ఇండ్లులేని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే కార్యక్రమం ఈనెల 31తో ముగుస్తుందని ఆమనగల్లు ఎంపిడిఓ కుసుమమాధూరి తెలిపారు. ప్రభుత్వం ద్వారా ఇండ్ల మంజూరుకు ప్రజాపాలనలో దరకాస్తు చేసుకున్నవారందరు ఇందిరమ్మ కమిటీలతో కలిసి గ్రామాలకు వస్తున్న సర్వే అధికారులకు సహకరించి సంబంధిత ధృవపత్రాలు, వివరాలు అందజేయాలని ఆమె కోరారు. మిగతా 2లో

## రాష్ట్ర ఐటీశాఖమంత్రిని కలిసి టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి

▶▶ టాస్క్ ఆధ్వర్యంలో కల్వకుర్తిలో ఏర్పాటుచేయబోతున్న స్కిల్ సెంటర్, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, ఐటిఇ అండ్ సి స్పెషల్ చీఫ్ సెక్రెటరితో ముఖాముఖి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): యూనైటెడ్ నేషన్స్ లోని న్యూ యార్క్‌లో 1ఎం, 1బి-8వ యాక్టి వేట్ ఇంపాక్ట్ సమ్మిట్‌ను విజయ వంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా టాస్క్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుంకిరెడ్డి రాఘ వేందర్‌రెడ్డి శనివారం తెలంగాణ రాష్ట్ర ఐటిశాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, ఐటిఇ అండ్‌సి స్పెషల్ చీఫ్ సెక్రెటరి జయేశ్‌రంజన్‌లను మర్యాదపూర్వకంగా కలిసినట్లు సుంకిరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి శివ తెలిపారు. ఈసందర్భంగా వారికి పుష్పగుచ్చం అందజేసి కల్వకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనే ధ్యేయంగా తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో కల్వకుర్తిలో ఏర్పాటు చేయబోతున్న స్కిల్ సెంటర్‌కు సంబంధించిన అంశాలతోపాటు, నియోజకవర్గ అభివృద్ధి తదితర అంశాల గురించి వారితో టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి వివరించడం జరిగిందని శివ వివరించారు.

### ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు

## ఈనెల 31 తుది గడువు

**మొదటిపేజీ తరువాయి...** ఈమేరకు ఆమనగల్లు మండలం మంగళపల్లి, చెన్నకేశవకాలని, రాంనుంతల, రాంనుంతల పెద్దతాండలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇంటింటి సర్వేను శనివారం ఎంపిడిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా దరకాస్తు దారుల నుండి సర్వే అధికారులు సంబంధిత యాప్‌లో పొందుపరుస్తున్న వివరాలను ఆమె పరిశీలించి దరకాస్తుదారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉపాధి నిమిత్తం హైద్రాబాద్ లాంటి దూరప్రాంతాల్లో నివాసాలు ఉంటున్న దరకాస్తుదారులంతా ఈనెల 31లోపు తమ గ్రామాలలో సర్వే అధికారులకు సంబంధించిన ధృవపత్రాలు అందజేయాలని సూచించారు. తుది గడువు ముగిసిన అనంతరం ఎట్టి పరిస్థితుల్లోనూ వివరాల నమోదు చేయడం జరుగదని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వినోద,ఆయా గ్రామాల పంచాయతి కార్యదర్శులు జగన్, సర్వే అధికారులు, అంగన్‌వాడీ టీచర్‌లు, ఇందిరమ్మ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

### మాజీ ఎంపి మందా జగన్నాథంకు టిడిపి నేత యాదిలాల్ పరామర్శ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 29): తీవ్ర అస్వస్థతకు గురై హైద్రాబాద్ నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగర్‌కర్నూల్ మాజీ పార్లమెంట్ సభ్యులు, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ మందా జగన్నాథంను ఆదివారం టిడిపి రాష్ట్ర నాయకులు, టిడిపి కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, న్యాయవాది అండేకార్ యాదిలాల్ పరామర్శించినట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన నీమ్స్ ఆస్పత్రికి చేరుకొని మాజీ ఎంపిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా యాదిలాల్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ జగన్నాథ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మాజీ ఎంపిని పరామర్శించిన వారిలో ఆమనగల్లు మాజీ చేనేత సంఘం అధ్యక్షుడు కోట కృష్ణయ్య, నాయకులు రాముగౌడ్ తదితరులు ఉన్నట్లు యాదిలాల్ వివరించారు.

## బాల్య మిత్రులు కలిస్తే ఎంతో ఆనందం

★పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన



బాలాపూర్ మేచర్ న్యూస్( డిసెంబర్ 29): బాల్య మిత్రులు కలిసి ఎంతో ఆనందంగా గడుపుతారో నేటితరం యువత చూడాల్సిన మధుర ఘట్టం పంచముఖ హై స్కూల్ 1992-93 బ్యాచ్ కి చెందిన పదో తరగతి విద్యార్థులంతా ఒకచోట చేరి సందడి చేశారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నున్న పంచముఖ హై స్కూల్ 1992-93 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి విద్యార్థులంతా పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని బాలాపూర్ దేవతల గుట్ట ఫామ్ హౌస్ లో తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. ఆటలాడి పెద్దరికాన్ని మరిచి బాల్యంలోకి వెళ్లారు. క్లాస్ రూమ్ లో జరిగిన చిలిపి చేష్టల మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుని 25 మంది విద్యార్థులు ఆదివారం అహోలోదంగా గడిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బోర్ర సురేందర్ రెడ్డి, ఆంజనేయులు, లక్ష్మీకాంత్, లక్ష్మీనారాయణ, చల్లారావు, లక్ష్మణ్ గౌడ్, మహేందర్, శేఖర్, ప్రవీణ్ కుమార్, శ్రీకర్, అరుణ్ కుమార్, అక్షి శేఖర్ గౌడ్, నర్సింగ్ రావు, ఎన్.మురహరి, మోహన్ సింగ్,శతగోపామ్, పూర్వ విద్యార్థులు.

## మాజీ సర్పంచ్‌కు డాక్టరేట్ ప్రధానం




యాచారం, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28): రాజు నాయక్ మాజీ సర్పంచ్ నుంచి డాక్టర్ వర్త్యావత్ రాజు నాయక్ గా డాక్టరేట్ పట్టా పొందడం సంతోషంగా ఉందని, తన సేవలు గుర్తించి పట్టా ఇచ్చినందుకు ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రిసర్చ్ యూనివర్సిటీ తమిళనాడుకు కు రాజు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి అనుసంధానమైన బొల్లిగుట్ట తండాకు చెందిన వర్త్యావత్ రాజు నాయక్ నిరు పేద చిన్న స్థాయి నుంచి వచ్చి నందివనపర్తికి సర్పంచ్ గా భాద్యతలు నిర్వహించి గొప్ప పేరు, సమర్ధ వంతమైన నాయకుడిగా పేరు పొందారు. ముందునుంచే సేవ భావం తో ఉన్న రాజు నాయక్ ను మండల స్థాయి రాజకీయాల్లో అవకాశం వరించింది, తన సతీమణిని ఎంపీపీని చేసి మండల ప్రజల మన్ననలను పొందారు.ఆపద అంటే ప్రజల వెన్నంటి ఉండి వారికీ ధైర్యం చెప్పేవాడు. మండల స్థాయి లోనే ఆయన సేవలు అందించడమే కాకుండా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు సైతం ఆపద అన్నవారికి అండగా నిలవడమే , డాక్టరేట్ రావడానికి కారణమని పలువురు మండల ప్రజలు తెలిపారు. పేద ప్రజలను ఆదుకున్న ఎన్నో ఆర్థిక సాయంలు ఆయన సొంతం అని నందివనపర్తి ప్రజలు తెలియపారు. రాజకీయంతోపాటు సేవా రంగంలో కూడా తన ఉనికి చాటారని, వైద్య శిబిరాలు, కంటి వైద్య శిబిరాలు, రక్తదానంతోపాటు అనేక కార్యక్రమాలు నిర్వహించడమే అందుకు నిదర్శనమని మండల ప్రజలు పేర్కొన్నారు. తనదైన శైలిలో ప్రజా నాయకునిగా ముద్ర వేసుకున్నారు, ప్రేమే మార్గం సేవే లక్ష్యంగా పనిచేస్తున్నారని మరి కొంత మంది రాజకీయ నాయకులు ఆయన్ను కొనియాడారు. రాజు నాయక్ సన్నిహితులు మాట్లాడుతూ... ఆయనకు కొన్ని సందర్భాల్లో ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నా సేవా కార్యక్రమాలు మాత్రం ఎక్కడ ఆపలేదని తెలిపారు. డాక్టర్ రాజు నాయక్ మాట్లాడుతూ.... ఎవరికి ఆపద వచ్చినా తన మాతృమూర్తి ఫౌండేషన్ స్థాపించి ప్రాంతాలతో సంబంధం లేకుండా మరిన్ని సేవా కార్యక్రమాలు తనకు సాధ్యమైనంతవరకు తన వంతుగా సహాయం చేస్తానని తెలిపారు. డాక్టరేట్ రావడంతో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు.డాక్టరేట్ పట్టా సాధించినందుకు రాజనాయక్ కు మాజీ ఎమ్మెల్యేలతో పాటు రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషులు, ప్రజలు అభినందించారని తెలిపారు.

## అనారోగ్యంతో ఏఎస్ఐ మృతి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 29): అనారోగ్యం కారణంగా షాద్‌నగర్ ఏఎస్ఐ కందాడి వెంకట్ రెడ్డి మృతిచెందాడు. ఆదివారం ఆయన స్వగ్రామమైన నాదర్‌గుల్‌లో నిర్వహించిన అంత్యక్రియల్లో షాద్‌నగర్ ఏసిపి రంగస్వామి, పట్టణ సిఐ విజయ్‌కుమార్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ బలరాంలు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఏసిపి రంగస్వామి ప్రగాడ సానుభూతి తెలియజేశారు. జులై నెలలో షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో విది నిర్వహనకు వచ్చిన వెంకట్ రెడ్డి అనారోగ్యానికి గురికావడంతో కొంత కాలంగా సెలవులో ఉన్నారని, ఆయన మృతి విచారకరమని ఏసిపి తెలిపారు. పోలీసు శాఖ తరపున ఏఎస్ఐ వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఆదుకుంటామని ఏసిపి తెలిపారు

## నేడు విద్యుత్ వినియోగంలో అంతరాయం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29):నేడు విద్యుత్ వినియోగంలో అంతరాయం ఉంటుందని పహాడీ షరీఫ్ ఏఈ ఎల్ వి సత్యనారాయణ తెలిపారు. జల్ పల్లి సబ్ స్టేషన్ నిర్వహణలో భాగంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నాం 2 గంటల వరకు జల్ పల్లి, శ్రీరామ కాలనీ, రిలయన్స్ కాలనీ,అద్నాన్ కాలనీ, మామిడిపల్లి, సిఎస్ఎఫ్ క్వాటర్స్, జిఎంఆర్ టౌన్షిప్, ఆర్ఆర్ మసాలా, గౌస్ నగర్, నూరి నగర్, ఏఅండ్ బి సోనీ గ్రూప్, లేక్ వ్యూ హిల్స్, హంద హిల్స్, అహ్మద్ నగర్, ఇస్మాయిల్ నగర్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, ప్రజలందరూ సహకరించాలని ఏఈ ఎల్ వి సత్యనారాయణ కోరారు.

## యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29):యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, జల్ పల్లి మున్సిపాలిటీ, వాది ఈ ముస్తఫా ప్రాంతంలో నివసించే మహమ్మద్ అన్వర్ హుస్సేన్ తన చిన్న కుమార్తె హజెరా ఫాతిమా( సమ్రీన్) వయస్సు 20 సంవత్సరాలు. ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం వరకు చదువుకొని ఇంట్లోనే ఉంటుంది. ఈ నెల 28న తమ బంధువుల ఫంక్షన్ కు కుటుంబ సభ్యులతో వెళ్లి రాత్రి 2:30 గంటలకు ఇంటికి వచ్చి పడుకున్నారు. మరుసటి రోజు ఉదయం 6 గంటలకు కుటుంబ సభ్యులు లేచి చూడగా తన చిన్న కూతురు ఇంట్లో కనిపించలేదు. దీంతో మహమ్మద్ అన్వర్ హుస్సేన్ తన కూతురు గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న బంధువుల వద్ద వెతికిన ఫలితం లేకపోయింది. అయితే తన కూతురిని ఫాజిల్ అనే వ్యక్తి తీసుకెళ్లి ఉండవచ్చని అనుమానంతో మొహమ్మద్ అన్వర్ హుస్సేన్ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## క్రీడాపోటీలు స్నేహభావం పెంపుకు దోహదం చేస్తాయి : మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మండ్లీ రాములు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 29): క్రీడాపోటీలు యువతలో స్నేహభావం పెంపుకు ఎంతగానో దోహదం చేస్తాయని ఆమనగల్లు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మండ్లి రాములు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం, క్రీడాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. ఆమనగల్లు మున్సిపాలిటి 3వ వార్డు పరిధిలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి మండ్లి రాములు ముఖ్య అతిధిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని లాంఛనంగా పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులంతా తమలోని ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయస్థాయిల్లో రాణించాలని కోరారు. యువత చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిర్య నాయక్, కుమార్, టోర్నమెంట్ ఆర్గనైజర్లు సంతోష్, కుమార్, రాజేష్ , క్రీడాకారులు ఉన్నారు.

## ఏకశిలానగర్ వెంచర్‌లో
# మోసాల మాయాజాలం

**మొదటిపేజీ తరువాయి...**

సంబంధిత ప్రాంతాల్లో పాస్ పుస్తకాలు, మ్యుటేషన్‌లపై కోర్టు స్టే ఉత్తర్వులు వచ్చినా, అవినీతిమయమైన వ్యవస్థ వీటిని పట్టించుకోవడంలేదు.

**వినిపిస్తున్న విమర్శలు:** రద్దయిన లేఅవుట్‌లలో ప్రభుత్వ అధికారులు లంచాలకు బానిసలై బ్రోకర్లకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల సమస్యలపై వారి నిర్లక్ష్యం సామాన్యులకు తీవ్రంగా తగులుతోంది.

**కొనుగోలుదారుల ఆందోళనలు:** వారు పెట్టుబడిగా తీసుకున్న ప్లాట్లను రక్షించుకోవడంలో విఫలమవుతామని భావించిన ప్లాట్ల యజమానులు ప్రతి ఆదివారం సమావేశమై ఉద్యమానికి సిద్ధమవుతున్నారు.

**మోసాలపై గట్టి చర్యలు అవసరం:** రద్దయిన లేఅవుట్లలో లావాదేవీలు కొనసాగి ంచేవారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, అధికారుల అవినీతి తీరు ను ఖండించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల కలలను కాపాడేందు కు మరింత సమగ్ర కార్యచరణ అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావునీ, మాజీ ఎమ్మెల్యేని
### కలిసిన సోషల్ మీడియా ఇంచార్జ్ చెన్నకేశవులు




**మాజీ మంత్రి హరీష్ రావుతో , మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డితో చెన్నకేశవులు**

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన చెన్నకేశవులు బిఆర్ఎస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ ఫార్మా కంపెనీ కేసులో జైలు నుండి విడుదలైన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని మరియు మాజీ మంత్రి హరీష్ రావు ని హైదరాబాద్‌లో వారి నివాసం మర్యాదపూర్వకంగా కలిశారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కమతం శ్రీనివాస్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 29)ః పరిగి పట్టణ కేంద్రంలోని ఎస్ గార్డెన్‌లో దోమ గ్రామ నివాసులు విష్ణు వర్ధన్ రెడ్డి, సుష్మిత తనయురాలు సాయి సహస్ర తనయుడు శరత్ చంద్ర రెడ్డి పుట్టుపంచల కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ మాజీ రెవిన్యూ మంత్రి తనయుడు కమతం శ్రీనివాస్ రెడ్డిపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోక మతం విష్ణు వర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజుకుమార్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కమతం భారతమ్మ, రత్నమాల, పవన్ కుమార్ రెడ్డి, రాకొండ మాజీ సర్పంచ్ వెంకటయ్య, కిష్టాపూర్ విజయభాస్కర్ గౌడ్, అంజి బాబు, లక్ష్మణ్, లింగయ్య, ఆంజనేయులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎస్ఎస్ ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడా పోటీలు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఏర్పాటై వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కుల్కచర్ల మండల కేంద్రంలోని వివేకానంద జూనియర్ కళాశాల ప్రాంగణంలో మండల స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బహుమతి ప్రధానం చేయడం జరిగింది. మొదటి బహుమతి చౌడపూర్ గెలుపొందగా, ద్వితీయ బహుమతి అల్మాస్ ఖాన్ పేట్ గెలుపొందడం జరిగింది. ఈ ఇరుజట్లకు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు.

# మితిమీరిన వేగంతో దూసుకెళుతున్న బాల్యం

**● వాహన డ్రైవింగ్కు మైనర్లను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు ● నియంత్రణ కోల్పోయి ప్రమాదాల బారిన పడుతున్న వైనం ● అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ఎవరిలోనూ కానరాని మార్పు ● మైనర్ డ్రైవింగ్‌పై పత్యేక దృష్టి సారిస్తున్న మేడ్చల్ ట్రాపిక్ పోలీసులు ● మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు..: ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమాన్ గౌడ్**






మేడ్చల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 29) : పట్టుమని 15 ఏళ్లు ఉండవు కానీ ద్విచక్ర వాహనాన్ని మాత్రం రయ్.. రయ్ మని నడిపిస్తారు. మరోవైపు మైనర్ బాలుడు బండి నడుపుతుంటే బండిపై కూర్చున్న తండ్రి మురిసిపోతుంటాడు. ఇలా ఇష్టానుసారంగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్లు ప్రమాదాలకు కారకులవుతున్నారు. లైసెన్సు లేకుండా వాహనం నడపడమే నేరం. అలాంటిది లైసెన్స్ పొందే వయసు అర్హత లేని వాళ్ళు వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. కొన్ని సందర్భాల్లో వారే ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఫలితంగా కుటుంబాల్లో తీరని విషాదం అలుముకుంటుంది. బడిలో పాఠ పుస్తకాలతో, ఆటలతో ఉషారుగా గడపాల్సిన చిన్నారులు ఆకతాయి చేష్టలతో రోడ్లపై ద్విచక్ర వాహనాలు నడుపుతూ పాదచారుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్నారు. కొన్నిసార్లు తల్లిదండ్రులే స్వయంగా వారి చేతికి వాహనాలు ఇచ్చి రోడ్డుపైకి పంపిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారు ఆకతాయి చేష్టలతో వాహనాన్ని అత్యంత వేగంగా నడిపి దానిని అదుపు చేసే సామర్థ్యం లేక ప్రమాదాలకు కారణం అవుతున్నారు. ఇలాంటి. సంఘటనలపై దృష్టి సారించిన పోలీసులు ప్రమాదాలకు కారకులు అవుతున్నా, అతివేగంగా వాహనాలు నడిపినా, తనిఖీల్లో పట్టుబడినా, వాహనాల యజమానులపై కేసులో నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నారు.

అతి గారాభంతో....:దూకుడు మీదున్న యువతరానికి పవర్ బైక్స్ కొనివ్వడంతో అసలే కోతి.. ఆపై కల్లు తాగింది.. అన్న చందంగా వారి వేగానికి లేకుండా పోతుంది. యువత మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ ఒకవైపు ప్రమాదాలకు గురువుతున్నారు. మరో వైపు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వారిని అదుపు చేయాల్సిన తల్లిదండ్రులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో వారి వేగాన్ని నియంత్రించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటుంటే కొందరు తల్లిదండ్రులు అధిక గారాబం చూపుతూ తమ తమ పిల్లలు వాహనాలు నడపడాన్ని గొప్పగా భావిస్తున్నారు. మరికొందరు పాఠశాలకు వెళుతున్న తమ పిల్లలకు వాహనాలు ఇచ్చి మరీ ప్రోత్సహిస్తున్నారు. పోలీసుల తనిఖీల్లో మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడిన సందర్భంలో వారి తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ ఇస్తున్నా ఫలితం లేకుండా పోతుంది.

చట్టం ఏం చెబుతుందంటే :

పదహారేళ్ళ లోపు వయసు కలిగిన యువతీ యువకులు గేర్లు లేని 50 సీసీ ఇంజన్ సామర్థ్యం ఉన్న వాహనాలను మాత్రమే నడపాలి. ప్రస్తుతం 50 సీసీ ఇంజన్ సామర్థ్యం కలిగిన వాహనాలు లేవు. అందుకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్సులు అధికారులు జారీ చేయడం లేదు. 18 ఏళ్ల లోపు వయసు ఉన్న యువతి యువకులు ద్విచక్ర వాహనాలు, ఆటోలు కార్లు నడిపేందుకు అర్హులు కారు.

**- 20 ఏళ్లు పూర్తయిన వారే నాలుగు చక్రాల వాహనాలు నడిపేందుకు అర్హులు. వీరు ఎనిమిదో తరగతి ఉత్తీర్ణత అయ్యి ఉండాలి.**

- 18 ఏళ్ల లోపు పిల్లలకు విచక్షణ మానసిక పరిపక్వత ఉండదు

**- మోటారు వాహనాలను నియంత్రించే సామర్థ్యాలు ఉండవు**

- మోటార్ వెహికల్ చట్టాలు నిబంధనలపై అవగాహన ఉండదు

**- డ్రైవింగ్ లైసెన్స్ పొందేందుకు అర్హులు కారు.**

**మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు..**
**: ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమాన్ గౌడ్**



బాలురు వాహనాలు నడపడం చట్టరీత్య నేరం. ఎవరైనా అతిక్రమించి ప్రమాదాలకు కారణమైనా, పోలీసులకు చిక్కినా వారి తల్లిదండ్రులు, వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటాం. పిల్లలు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వారి తల్లిదండ్రులను వాహన యజమానిని పిలిచి కౌన్సిలింగ్ ఇస్తున్నాము. ఆర్థికంగా చట్టపరంగా ఎదురయ్యే నష్టాలను తెలియజేస్తున్నాం. ఎవరూ మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు. పోలీస్ స్టేషన్ పరిధిలో వీటిపై ప్రత్యేకంగా నిఘా ఉంచాం. ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాల్సిందే. తప్పు చేస్తూ దొరికిపోతే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవు.

# ఒకరు నోటీసులు.. మరొకరు సమావేశాలు..

**● అక్రమ రీసార్ట్ నిర్వహకులకు గోదుమ గూడ పంచాయతీ కార్యదర్శి స్వాతి నోటీసులు ● అదే రీసార్ట్ నిర్వహకులతో డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి సమావేశం ● అధికారుల తీరుపై స్థానికుల విమర్శలు**

వికారాబాద్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 29)ః అక్రమ రీసార్ట్‌లకు ఒకరు నోటీసులు ఇవ్వగా.. మరొకరు అక్రమ రీసార్ట్ నిర్వహకులతో సమావేశం నిర్వహించడంతో స్థానికుల నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సర్పన్‌పల్లి ప్రాజెక్టు చుట్టు అక్రమ రీసార్ట్‌లు పుట్టగొడుగుల్లా ఉన్నాయి. దీంతో ఆ రీసార్ట్‌లకు గోదుమగూడ పంచాయతీ కార్యదర్శి స్వాతి శనివారం నోటీసులు అందజేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్న రీసార్ట్‌లలో న్యూ ఇయర్‌వేడుకులు చేసుకోవడానికి వీలు లేదని నోటీసులు పేర్కొన్నారు. ఈ నోటీసులు వెల్డర్నెస్, టిక్కి విలేజ్, అవని, వింటేజ్ విలేజ్ రీసార్ట్‌లకు నోటీసులు అందజేశారు. వీరికి నోటీసులు అంద జేసినప్పటికి వారు నోటీసులను లెక్కచేయకుండా యదావిధిగా న్యూ ఇయర్ వేడులకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో నోటీసులు అందుకున్న రీసార్ట్ నిర్వహకులతో ఆదివారం డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు అందించడం ఆశ్చర్యకర విషయం. గోదుమ గూడ పంచాయతీ కార్యద ర్శి అనుమతులు లేని రీసార్ట్‌లలో నూతన సంవత్సర వేడుకలు నిలిపివేయాలని నోటీసులు ఇవ్వగా.. డీఎస్పి శ్రీనివాస్ రెడ్డి అక్రమ రీసార్ట్ నిర్వహకులతో సమావేశం నిర్వహించి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని పేర్కొనడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అనుమతులు లేని రీసార్ట్‌లలో ఈ వెంట్‌లకు ఎలా అనుమతి ఇస్తారని పలువురు పేర్కొన్నారు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా భారీ డీజే శబ్దాలతో వేడుకలు జరుపుకోవడంతో ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని స్థానికులు తెలుపుతున్నారు.

**గతంలో రీసార్ట్‌లలో గందరగోళం..**

గత సంవత్సరం రీసార్ట్‌లలో గందరగోళం ఏర్పడి విషయం అందరికి తెలిసిందే. సర్పన్‌పల్లి ప్రాజెక్టు చుట్టు వెలసిన రీసార్ట్‌లలో మద్యం మత్తులో యువకులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. దీంతో పలువురు తీవ్ర గాయాలు అయిన సంఘనలు ఉన్నాయి. అంతేకాకుండా ఇష్టానుసారంగా మత్తు పదార్థాలు, డీజేలతో భారీ శబ్దాలు, యువతీ యువకులతో డ్యాన్సులతో హంగామా సృష్టించారు. అనంతగిరి గుట్టు కింద ఉన్న ఓ రీసార్ట్‌లో కెరెల్లి గ్రామ యువకులపై రీసార్ట్ బౌన్సర్లు దాడులు చేయడంతో స్థానిక యువకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. రీసార్ట్ నిర్వహకులు ఏర్పాటు చేసుకున్న బౌన్సర్లు



ఇష్టానుసారంగా దాడులు చేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. అంతేకాకుండా గతంలో పోలీస్ నిబందనలను ఏ ఒక్క రీసార్ట్ నిర్వహకులు పాటించలేదు. ఈ సారి కూడా పోలీస్‌ల నిబంధనలు పాటిస్తారా.. లేదా చూడాలి..

# రాష్ట్రకూటుల శిధిల ఆలయాన్ని ప్రభుత్వం వెలుగులోకి తేవాలి



– పురావస్తు పరిశోధకులు ఈమని శివనాగిరెడ్డి





నందిగామ, మేజర్‌న్యూస్(డిసెంబర్ 29):నందిగామ మండలం నర్సప్పగూడ చెరువుకట్ట కిందభాగాన ఉన్న క్రీ.శ. 9వ శతాబ్ది నాటి శిథిల శివాలయాన్ని ప్రభుత్వం వెలుగులోకి తెచ్చి పదిలపర్చాల్సిన అవసరముందని పురావస్తు పరిశోధకులు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి అన్నారు. నేచర్ అండ్ ఇండియన్ కల్చర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పట్నం కృష్ణంరాజు ఇచ్చిన సమాచారం మేరకు ఆయన ఆదివారం నర్సప్పగూడ చెరువు దిగువన శిధిలావస్థలో ఉన్న శివాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆలయంపైన శిఖరం, బయటి గోడలు పడిపోయినట్లు గుర్తించి మాట్లాడుతూ ఈ ఆలయం సుమారు 1100 సంవత్సరాల క్రితం రాష్ట్ర కూటులనే రాజులచే నిర్మించబడి ఉందని, ముఖద్వార శాఖలపై గల శివుని, ద్వారపాలక శిల్పాల వల్ల ఈ ఆలయం శివాలయం అని తెలిపారు.అదేవిధంగా అర్ధ మండపంలో కాకతీయుల కాలపు సప్తమాతృకలు, గణేశ శిల్పాలు ఉన్నాయని, చారిత్రత్మాక ప్రాధాన్యత గల ఈ ఆలయాన్ని, శిల్పాలను ప్రభుత్వం కాపాడి వెలుగులోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలని కోరారు. శివనాగిరెడ్డి, కృష్ణంరాజు కోరారు. శిధిలావస్థకు చేరిన శివాలయాన్ని వారు సందర్శించిన సమయంలో అయ్యప్ప స్వాములు బంటారం వెంకటేష్, నక్కల శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# నల్లజెర్వు సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ నేత నవీన్‌గౌడ్

- బడుగు, బలహీనవర్గాల అండతో గ్రామాభివృద్ధికి కృషిచేస్తున్న వడ్డేపల్లి నవీన్‌గౌడ్
- ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో రూ.10లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రూ.5లక్షలతో సిసిరోడ్డు నిర్మాణానికి చొరవ
- ప్రజాధరణ కలిగిన నవీన్‌గౌడ్‌కు స్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పించాలంటున్న గ్రామస్థులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 29):ఉన్నంతలో పరులకు సహాయపడాలన్నా సేవాభావంతో గ్రామంలోని బడుగు, బలహీనవర్గాలకు అండగా వుంటూ పుట్టిపెరిగిన సొంత గ్రామం సమగ్రాభివృద్ధే సంకల్పంగా ముందుకు సాగుతున్నారు మాడ్గుల మండలం నల్లజెర్వు కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి నవీన్‌గౌడ్. గతంలో భారతీయ జనతాయువమోర్చా జిల్లా కార్యదర్శిగా పనిచేసిన ఈయన 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు నల్లజెర్వుకు చెందిన సుమారు 60మంది గ్రామస్థులతో అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. విద్యార్థి దశనుండే ప్రజాసమస్యల పరిష్కారానికి ఉధ్యమిస్తూ బిజెవైఎం జిల్లా కార్యదర్శిగా ఉన్న సమయంలో నల్లజెర్వుతో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలకు బిటిరోడ్లు నిర్మించాలని పలువురు నాయకులతో కలిసి నవీన్‌గౌడ్ పాదయాత్ర చేపట్టారు. చిరుప్రాయంలోనే ప్రజా సమస్యల పరిష్కారానికి ఉధ్యమిస్తున్న ఈయనకు అనేక అవరోధాలు ఎదురైనా లెక్కచేయక మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతూ సొంత గ్రామానికి చెందిన పేదలు ఎదుర్కొంటున్న భూసమస్యలు మొదలు అనుకోనివిధంగా అకాలమరణం పొందినవారి కుటుంబాలకు తోచినవిధంగా ఆర్థిక తోడ్పాటునందిస్తూ మానవతను చాటుకుంటున్నారు. ఈ క్రమంలో గ్రామస్తులతో కలిసి కాంగ్రెస్‌లో చేరిన నవీన్‌గౌడ్‌కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో పాటు మండల కాంగ్రెస్ అగ్రనేతలు సైతం అండగా నిలువడంతో నల్లజెర్వు గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో 5లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణంతో పాటు 10లక్షల రూపాయలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి కృషిచేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజాధరణ కలిగిన నవీన్‌గౌడ్‌కు రాబోవు స్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పిస్తే నల్లజెర్వు గ్రామం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని స్థానికులు పేర్కొంటున్నారు.

**ఉన్న ఊరు కన్నతల్లితో సమానమని గ్రామాభివృద్ధికి కృషిచేస్తున్నా**

**వడ్డేపల్లి నవీన్‌గౌడ్**

**– కాంగ్రెస్ నాయకులు, నల్లజెర్వు**



ఉన్న ఊరు కన్నతల్లితో సమానమని భావించి పుట్టిపెరిగిన సంత గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు గ్రామస్థులతో కలిసి కృషిచేస్తు న్నాను. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పెద్దల సూచనలు, మార్గదర్శకాల మేరకు ముందుకు సాగుతూ తమ గ్రామాన్ని అన్నివిదాలుగా అభివృద్ధి చేసుకోవడానికి కృషిచేస్తాను. ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రత్యేక చొరవతో తమ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి 5లక్షల రూపాయలు, 10లక్షల రూపాయల నిధులతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాధనలు పంపారు. గ్రామస్తులకు అండగా వుంటూనే కాంగ్రెస్ బలోపేతానికి శాయశక్తులా కృషిచేస్తాను.

## రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది – సంక్రాంతి నాటికి రైతుల ఖాతాలో రైతు భరోసా దేప భాస్కర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29):కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు అండగా ఉంటుందని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గా క్యారగారి శ్రీధర్ ఎన్నిక అయ్యారు. ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన శ్రీధర్ ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డిని వారి నివాసంలో మర్యాపూర్వకంగా కాలిసి శాలువాతో సన్మానించి, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లడుతూ. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల టైమ్ లో ఇచ్చిన హామీలు తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు. గ్యారెంటీలో మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, చేయూతకు . ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ కు అమలులోకి వస్తాయి అని అన్నారు. సంక్రాంతి నాటికి రైతుల ఖాతాలో రైతు భరోసా పడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, పున్న గణేష్ నేత,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, పందులవెంకటేష్ గౌడ్,జంగయ్య, పవన్, భిక్షపతి,దయాకర్, నర్సింగ్,వినాయ్, భాను,జనార్దన్, విప్లవ రెడ్డి, నగేష్ పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి గుడికి విరాళం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 29) : చేవెళ్ల మండలం పామెన గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వీరభద్ర స్వామి దేవాలయం అభివృద్ధికి రావులపల్లి మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ రూ.25వేలు, రాష్ట్ర నాయకులు శేరి నర్సింగ్‌రావు బ్రదర్స్ రూ.50వేల విరాళాలను ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఆలయాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని, గ్రామాల్లో ఆలయాలు నిర్మించడం వల్ల భక్తిభావం పెంపొందుతుందన్నారు. పామెన గ్రామంలో నిర్మిస్తున్న వీరభద్ర స్వామి ఆలయ నిర్మాణంకు దాతలు ముందుకు రావాలని సూచించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలను శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

## అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన మాణిక్యమ్మగూడ



మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 29): మండలంలోని మాణిక్యమ్మగూడలో గ్రామంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ, ఇరుముడి పూజను ఆదివారం ఘనంగా నిర్వహిచారు. తాజా మాజీ సర్పంచ్ మాసారం చెంద్రయ్య గౌడ్ ఆధ్వర్యంలో రామ్‌మోహన్ గురుస్వామి అమృత హస్తాలతో శ్రీశ్రీ అయ్యప్ప స్వామికి అభిషేకాలు, అలంకరణతో భక్తులను కనువిందు చేశాయి. అయ్యప్ప స్వామి పల్లకి, భజన మండలి భక్తి గీతాలలో భక్తులు ఆకట్టుకున్నాయి. ఇరుముడుతలో అయ్యప్ప స్వాములు శబరిమలకు బయలు దేరి వెళ్లారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత శరత్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 29): మాడ్గుల మండల కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని శరత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించినట్లు యువజన కాంగ్రెస్ నాయకులు అన్నెపాక కిరణ్ తెలిపారు. హైద్రాబాద్ సమీపంలోని కొహెడ ప్రైవేట్ రిసార్ట్‌లో నిర్వహించిన జన్మదిన కార్యక్రమానికి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, శరత్‌రెడ్డి మిత్రులు హాజరైనట్లు కిరణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు శరత్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపినట్లు కిరణ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు మారెపల్లి శివగౌడ్, మెట్టు మహేష్ గౌడ్, అన్నెపాక శేఖర్, కాట్ల మహేందర్ గౌడ్, బొమ్మ పర్వతాలు, వరికుప్పల వెంకటరమణ ,సింగం మధుకర్, ప్రశాంత్ రెడ్డి, అంబల్ల యాదయ్యతో పాటు శరత్‌రెడ్డి మిత్రబృందం తదితరులు పాల్గొన్నట్లు అన్నెపాక కిరణ్ తెలిపారు.



# గ్రామ పట్టణాల స్థాయి నుండి బీసీల ఉద్యమాన్ని బలోపేతం చేయాలి

- రాష్ట్ర నాయకత్వం జిల్లాల్లో పర్యటించాలి
- అవగాహన సదస్సులు నిర్వహించాలి
- ఐదు దశాబ్దాలుగా ఆర్ కృష్ణయ్య చేసిన ఉద్యమాలని ప్రజలకు వివరించాలి
- బిసి రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో రాజ్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న రాజ్ కుమార్

తాండూరు మేజర్‌న్యూస్ (డిసెంబర్ 29)॰ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఏర్పడి నేటికీ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ హోటల్ అభినందన్ గ్రాండ్‌లో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ అధ్యక్షతన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాట చేశారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్య నాయకులు వివిధ జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి వికారాబాద్ జిల్లా నుండి జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి పాల్గొన్నారు. విద్యార్థి దశ నుండి రాజ్ కుమార్ బీసీ సంఘంలో చురుకుగా పాల్గొంటున్నందుకు వారిని ఆర్ కృష్ణయ్య ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ బీసీల నినాదం వాదం గ్రామస్థాయిలో వెళ్లాలంటే రాష్ట్రస్థాయి నాయకులు గ్రామాలలో పట్టణాలలో పర్యటించి బీసీలలో చైతన్యం తీసుకురావడానికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని అదేవిధంగా గత ఐదు దశాబ్దాలు నుండి జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య చేస్తున్న ఉద్యమాలని ప్రజలకు వివరించే విధంగా జిల్లాస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని రాజ్ కుమార్ కోరారు అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ విద్యార్థి సంఘం అధ్యక్షులు రామకృష్ణ యువజన సంఘం అధ్యక్షులు అంజి బీసీ సేన సంఘం నేత ఉదయ్ అనంతయ్య మరియు వివిధ జిల్లాల బీసీ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



రాజ్‌ను సన్మానం చేస్తున్న దృశ్యం

# దేశ పురోగతిలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పాత్ర ఎనలేనిది

- ఆర్థిక సంస్కరణలు గాడిన పెట్టిన ఘనణీయుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్
- పీర్జాదిగూడ కార్పొరేషన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న తుంగతుర్తి రవి

మేడిపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)॰ భారత దేశ పురోగతిలో తనదైనా ముద్ర వేసుకొని,ఎన్నో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన గొప్ప నేత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని పీర్జాదిగూడ కార్పొరేషన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అన్నారు. ఈ మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘణంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టి గణనీయమైన అభివృద్ధి పథంలో నడిపించి, దేశ అభ్యున్నతిలో అత్యంత కీలకమైన పాత్ర పోషించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నారోజు జంగాచారీ, పాలడుగు సురేందర్ రెడ్డి,జోగు సోమయ్య, కంది రంజిత్ రెడ్డి,విజయందర్ రెడ్డి,రంగన్న గౌడ్,బర్రె నాగరాజు, ఉప్పరి ఉదయ్, గొంగిడి కృష్ణ, అదాల అమర్నాథ్ తదితర నాయకులు పాల్గోన్నారు.

# సమాజ సేవే లక్ష్యంగా యువత పని చేయాలి

- సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి



సూర్య యూత్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మాజీ సింగల్ విండో డైరెక్టర్ బోయపల్లి కొండల్ రెడ్డి, తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 29) : సమాజ సేవే లక్ష్యంగా యువత పని చేసి ప్రజల మన్ననలను పొందినప్పుడే సార్ధకత ఉంటుందని రైతు సహకారం సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ యాదాద్రి పార్క్ ఆవరణలో సూర్య యూత్ 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో కలిసి ఆదివారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ యువజన సంఘాలు సామాజిక శ్రేయస్సు కోసం కృషి చేయాలని అన్నారు. సూర్య యూత్ అసోసియేషన్ ఎంతో చరిత్ర ఉందని, సామాజిక కార్యక్రమాలలో తనదంటూ ప్రత్యేక చాటుకుంటుందని గుర్త చేశారు. సమాజంలో పలు రకాల రుగ్మతలను తొలిగించేవిధంగా యువతను పెడదారి పట్టకుండా చైతన్యం చేయడంలో యువజన సంఘాల కృషి చాల అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యంజాల భాస్కర్ గౌడ్, మాదిరెడ్డి మంగారెడ్డి, కె.ఎం.రెడ్డి, జితేందర్ నాయక్, నల్లవెల్లి శావాజీ, మట్ట రమేష్, మొగుళ్ళ కృష్ణ గౌడ్, ఆర్జున్ రెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, రాజు నాయక్, తిరుమల్ రెడ్డి, ఏ.కృష్ణ, కె.శ్రీనివాస్, అల్వాల సంతోష్, చిరంజీవి, బాల రాజు, రఘురాంరెడ్డి, నల్లవెల్లి మురళి, శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్, ఉసికె రాఘవేందర్ రెడ్డి, హరీష్, ప్రశాంత్ నాయక్, సంతోష్ నాయక్, యశ్వంత్, భవాని శంకర్, సాయి ప్రణత్ రెడ్డి, హరి, శివ, టోని తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక, మానసిక ప్రశాంతత సిద్దిస్తుంది

- పీర్జాదిగూడ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి




మేడిపల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)॰ క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం సొంతమవుతుందని పీర్జాదిగూడ నగర 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని కార్ల్ బ్యాడ్మింటన్ అకాడమి 3వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ నేటి తరం ఉరుకుల పరుగుల యాంత్రిక జీవనంలో క్రీడలు నిశ్చల జీవనానికి ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. సమాజంలో అనేక మంది అసాధారణ జీవన శైలితో ఊబకాయం, అధిక బరువు సమస్యలతో పాటు మానసిక ఒత్తిడిలతో సహజీవనం చేస్తున్నారని వాటిని దూరం చేసేందుకు క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు. అదే విధంగా కార్ల్ బ్యాడ్మింటన్ అకాడమి లో శిక్షణ పొంది తెలంగాణ అండర్ 11 ఛాంపియన్ షిప్ లో పాల్గొని కాంస్య పథకం సాధించిన అయాన్ మరియు కిషోర్ లను అభినంధించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మూలే నళిని మధుసూదన్, అవినాష్ రెడ్డి, హెడ్ కోచ్ లు - సురేష్, దీప్తి షాలిని, కోచ్ లు, శ్యామ్, క్రీడాకారులు, కాలనీ తదితరులు పాల్గోన్నారు.




# దివ్యాంగులకు చట్టాలపై అవగాహన సదస్సు

- దివ్యాంగులు ఎంచుకున్న రంగాల్లో రాణించాలి
- మేడిపల్లి సిఐ గోవింద్ రెడ్డి




దివ్యాంగులకు చట్టాలపై అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మేడిపల్లి సీఐ గోవింద రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)॰ దివ్యాంగులకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం రాజలింగం కాలనీలోని బల్మూరి రావు సుమన్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల వారోత్సవాల ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా మేడిపల్లి పోలీస్ స్టేషన్ సీఐ గోవింద రెడ్డి హాజరై మాట్లాడుతూ... దివ్యాంగులు ధైర్యంగా, ఆత్మ విశ్వాసంతో ఉండాలని వారిలో దాగి ఉన్న ప్రధిభను వెలికి తీసి వారు ఎంచుకన్న సంబందిత రంగాల్లో రాణించాలని సూచించారు. దివ్యాంగుల చట్టాలపై, వారి హక్కులపై అవగాహనను కల్పించారు. అదేవిధంగా సైబర్ క్రైమ్,డయల్ 100 ప్రాముఖ్యతను వివరించారు. దివ్యాంగులకు సాయం చేయడానికి,వారు తమ స్వశక్తితో నిలబడి నలుగురికి సాయపడేవిధంగా ఎదగడానికి ప్రభుత్వంతో పాటు పౌరులందరూ తోడ్పాటును అందించాలని అన్నారు. అందరూ ఐక్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారానికి పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఉదయ్ భాస్కర్, కార్పోరేటర్ కాడె పోచయ్య, పోలీస్ సిబ్బంది. కొత్త కిషోర్ గౌడ్, వికలాంగుల రాష్ట్రాధ్యక్షుడు కొండ కిరణ్. దివ్యాంగుల రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గోన్నారు.



సమావేశంలో పాల్గొన్న స్థానికులు

# జహంగీర్ పీర్ దర్గాను దర్శించుకున్న మున్సిపల్ కౌన్సిలర్

కొడంగల్, డిసెంబరు 29 (మేజర్ న్యూస్):
మతసామరాస్యానికి ప్రతీక, వందల ఏళ్ల నాటి చరిత్ర కలిగిన కొత్తూర్ జహంగీర్ పీర్ దర్గాను కొడంగల్ మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్ పర్సన్ వాణిశ్రీ యాదవ్ కుటుంబ సభ్యులు ఆదివారం దర్శించుకున్నారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందు, ముస్లిం తేడా లేకుండా పెద్ద ఎత్తున భక్తులు దర్గాకు వచ్చి తమ మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు.




## నేడు రూ.10 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కొడంగల్, డిసెంబరు 29 (మేజర్ న్యూస్): కొడంగల్ మున్సిపల్ పరిధిలో రూ.10 కోట్లతో రోడ్లు తదితర అభివృద్ధి పనులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి శంకుస్థాపనల్లో పాల్గొంటారని పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11:30 గంటలకు స్థానిక కడా కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ అనంతరం మున్సిపల్ పరిధిలో రోడ్లు తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా బొంరాస్‌పేట్, దుద్యాల్ మండల కేంద్రాల్లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# తిమ్మపూర్‌లో వైభంగా అయ్యప్ప మహపడి పూజ మహోత్సవం

## పూజలో పాల్గొన్న మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి, అందెల శ్రీరాములు యాదవ్





కందుకూరు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 29): కందుకూరు మండలం తిమ్మాపూర్‌లో అయ్యప్ప స్వామి మహపడిపూజ, ఇరుముడి మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. రుద్రపాల రాము ఆద్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పూజలో కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి సతీమణి కావ్యారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్,మహేశ్వరం ఇంచార్జీ ఎల్మటి దేవేందర్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం గ్రామంలో రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలపై అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంద జ్యోతిపాండు, మాజీ సర్పంచ్‌లు పున్న భిక్షపతి, రాజేందర్‌రెడ్డి, నాయకులు డిల్లీ వెంకటేష్, చిందం మల్లేష్, బీజేపీ, బీజేవైయం నాయకులు, స్వాములు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పిరమిడ్‌లో అట్టాహాసంగా కొనసాగుతున్న ధ్యాన మహాయాగం

▶▶ వేలాదిగా తరలివస్తున్న ధ్యానులు, ధ్యాన గురువులు, సందర్శకులు, పిరమిడ్ మాస్టర్లు ▶▶ ధ్యాన, సాంస్కృతిక కార్యక్రమాలతో ఓలలాడుతున్న ధ్యానులు, ధ్యానగురువులు








కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 29): కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి సమీపంలోని కైలాస్‌పురి మహేశ్వర మహాపిరమిడ్‌లో ఈనెల 21న ప్రారంభమైన ధ్యానమహాయాగం అట్టాహాసంగా కొనసాగుతూ ఆదివారం 9వరోజుకు చేరింది. పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ కార్పోలు విజయభాస్కర్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ యాగానికి దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ధ్యానులు, ద్యానగురువులు, సందర్శకులు వేలాదిగా తరలివస్తున్నారు. ఈసందర్భంగా కళాకారులు, పిరమిడ్ మాస్టర్ల, ప్రముఖుల సందేశాలతో పాటు యోగా, వేదపఠనం, సంగీత నాథ ధ్యానంతో పిరమిడ్ ధ్యానకేంద్రం ఆధ్యాత్మికత, ధ్యానం సంతరించుకొని ధ్యానులంతా ఓలలాడుతున్నారు. ఈ సందర్భంగా యోగా నిపుణులు వెంకటేశ్ ఆధ్వర్యంలో యోగా ఆసనాలు, ప్రాణాయణం, ముద్రలు గురించి వివరించి ధ్యానులకు యోగా, ధ్యానంపై చక్కటి అవగాహన కల్పించారు. చైతన్య, మాస్టర్ తేజాలు అద్భుతంగా వేదపఠనం చేసి ధ్యానులకు చక్కటి వేద జ్ఞానాన్ని అందించారు. అదేవిధంగా బ్రహ్మర్షి పత్రీజీ అందించిన వీడియా సందేశాలు, అందరికి అధ్భుతమైన జ్ఞానాన్ని అందించాయి. కడ్తాల్‌లోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ లో పత్రీజీ ధ్యాన మహా యాగం అత్యంత వైభవంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ పిరమిడ్ మాస్టర్లు పాల్గొని తమ సందేశాలు ఇచ్చారు. శనివారం సీనియర్ పిరమిడ్ మాస్టర్ లక్ష్మణ్‌రావు పాల్గొని తన సందేశాన్ని ఇచ్చారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ ఇంత అధ్భుతంగా అభివృద్ధి చెందడంలో లక్ష్మణ రావుది ముఖ్య ప్రాత వుందని కొనియాడారు. అనంతరం లక్ష్మణ్ రావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పత్రీజీ కుమార్తె పరిణితపత్రీ మాట్లాడుతూ ప్రపంచాన్ని ధ్యానమయం, శాఖాహారమయం చేయాలన్న సంకల్పంతో ప్రపంచ ధ్యాన గురువు బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ ద్యాన జగత్ స్థాపనకు కృషి చేశారన్నారు. ప్రతి ఒక్కరు ధ్యాన విలువ గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ ట్రస్ట్ నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు పెంచలయ్య, నెల్లూరు జిల్లా సీనియర్ పిరమిడ్ మాస్టర్ జే. జే. నారాయణ, అనంతపురం జిల్లా సీనియర్ పిరమిడ్ మాస్టర్ రవిశంకర్, ఆనంద్, ప్రకాశం జిల్లా సీనియర్ పిరమిడ్ మాస్టర్ సునీల్, ఆసిపాబాద్ జిల్లా, ములుగు జిల్లా, రంగారెడ్డి జిల్లా, సూర్యాపేట జిల్లాల పిరమిడ్ మాస్టర్లు రాజలింగ్, రఘుపతి, నర్సింగ్ రాజు, సిద్ధపూర్యప్రకాశ్ రావు, వెంకటేశ్వర్లు, సీనియర్ పిరమిడ్ మాస్టర్ వేణుగోపాల్ రెడ్డి, శివరామప్ప, వివిధ ప్రాంతాల ధ్యానులు, ధ్యానగురువులు, సందర్శకులు, పిరమిడ్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# హరిహర సుతుడు అయ్యప్ప సేవలో శ్రీరాములు అందెల



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 29):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో శ్రీశైలం యాదవ్ నేతృత్వంతో అశోక్ గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.... ప్రజలపై అయ్యప్ప స్వామి వారి కృప తప్పక ఉంటుందని ప్రజలందరూ సుఖసంతోషలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ తోట ప్రతాప్ రెడ్డి, బిజెపి నాయకులు రవికాంత్ గౌడ్, నర్సింగ్ యాదవ్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు అయ్యప్ప స్వాములు తదితరులుపాల్గొన్నారు.

# చౌహాన్ ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 29): మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ బాలాజీ నగర్ లో చౌహాన్ ఆస్పత్రి యజమాన్య నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి చేతుల మీదగా ఉచిత శిబిరం తో పాటు 2025 క్యాలెండర్ ను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... నిరుపేదలు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్ కుమార్ చౌహాన్ , డాక్టర్ వినయ్ కుమార్ చౌహన్ , లక్ష్మారెడ్డి, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ గాయత్రి చౌహన్, మేనేజర్ శ్రీకాంత్, మహిళలు ఆసుపత్రికి సిబ్బంది కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఉత్తమ మోటివేషనల్ స్పీకర్ ట్రైనర్‌గా నవీన్‌కుమార్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 29) : ఫరూఖ్‌నగర్ మండలం హాజీపల్లి గ్రామానికి చెందిన నవీన్‌కుమార్ ఉత్తమ మోటివేషనల్ స్పీకర్ ట్రైనర్‌గా సర్టిఫికెట్ అందుకున్నారు. గత రెండు రోజులుగా సికింద్రాబాద్ మినర్వా గ్రాండ్ హోటల్‌లో ఇంపాక్ట్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఆద్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు వ్యక్తిత్వ వికాస నైపుణ్యతకు సంబందించి కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన హాజిపల్లి గ్రామ నవీన్‌కుమార్ సర్టిఫైడ్ మోటివేషనల్ స్పీకర్‌గా గుర్తించారు. ఈ సందర్బంగా ఇంపాక్ట్‌క్లబ్ ఇంటర్న్యాషనల్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు , సినీ నటులు కెవి ప్రదీప్ చేతుల మీదుగా నవీన్‌కుమార్ సర్టిఫికెట్ అందుకున్నారు. నవీన్‌కుమార్ సేవలుఎ సమాజానికి ఎంతో అవసరమన్నారు.

# ప్రజాపాలనలో దరకాస్తు చేసుకున్నవారందరికి సర్వేలో అవకాశం కల్పించాలి



▶▶ ప్రజాపాలనలో దరకాస్తు చేసుకున్న వివిధ గ్రామాల పేదల పేర్లు అధికారులు ఆన్‌లైన్‌లో చేర్చలేదు ▶▶ ఇందిరమ్మ ఇంటింటి సర్వే జాబితాల్లో పేర్లు లేక ఇండ్లులేని పేదలు ఆందోళన చెందుతున్నారు ▶▶ అధికారులు దరకాస్తు చేస్తున్నవారందరికి న్యాయం చేసేలా చర్యలు చేపట్టాలి: సుద్దపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మా

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 29): అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు మంజూరుచేయాలన్న ఉన్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనకు శ్రీకారం చుట్టిందని మాడ్గుల మండలం సుద్దపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత గ్యార నర్సింహ్మా అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి దరకాస్తు చేసుకున్న మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల పేదల పేర్లు ప్రస్తుతం గ్రామాల్లో అధికారులు చేపట్టిన సర్వే లిస్టుల్లో చేర్చబడకపోవడంతో ఇండ్లులేని పేదలు ఆందోళనకు గురవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం గ్యార నర్సింహ్మా మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ పేదలందరికి కాంగ్రెస్ ప్రభుత్వం మేలు చేయాలని చూస్తుండగా అధికారుల అలసత్వం కారణంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిరుపేదలకు అవకాశం దక్కుండ పోతున్నట్లు విచారం వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో దరకాస్తు చేస్తున్నవారి పేర్లు సర్వే అధికారులకు ఇచ్చిన లిస్టుల్లో లేకపోవడంతో పేదలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి చేపట్టిన సర్వే ఈనెల 31తో ముగుస్తున్న తరుణంలో ఈ పథకానికి దరకాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి పేరును ఆన్‌లైన్‌లో పొందుపర్చి న్యాయం చేసేలా సంబంధిత అధికారులు సత్వరచర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్

పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 29). పరిగి ఆర్టీసీ బస్టాండ్ ఆదివారం ( పరిగి-షాద్నగర్ వయా కంకల్,పరిగి-కోస్గి, పరిగి-మహబూబ్నగర్,పరిగి-కూల్కచెర్లా -చౌడపుర్ - నవాబ్ పెట్) 4 నూతన బస్సులను డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం, సుఖమయం అని అన్నారు. నూతనంగా ప్రారంభించిన 4 బస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి మహాలక్ష్మి పథకం ద్వార మహిళలలో ఆత్మస్థైర్యాన్ని నింపింది ప్రజా ప్రభుత్వం అన్నారు. అదేవిధంగా పరిగి డిపో నుండి 29 కోట్ల రూపాయలను మహిళల ఉచిత టికెట్లకు ఇప్పటివరకు ప్రభుత్వం చెల్లించిందని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు చేయూత అందిస్తున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వము అని తెలిపారు. అన్ని గ్రామాలకు, తండాలకు రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన వసతులు కల్పించడం కోసం బీటీ రోడ్లు నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. పరిగి షాద్ నగర్ మరియు పరిగి -నస్కల్ - వికారాబాద్ రోడ్లు నాలుగు లేన్ల రోడ్లు మంజూరు కానున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడే మరో రెండు నూతన 108 అంబులెన్స్ లను ప్రారంభించారు.

**ప్రజా పాలనలో ప్రజల సంక్షేమం, అభివృద్దే లక్ష్యం - ఎమ్మెల్యే టిఆర్ఆర్......**

పరిగి మండలానికి సంబంధించిన 85 మంది లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజాపాలన అందిస్తున్నామని తెలిపారు.. పేదల సంక్షేమము అభివృధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్.



కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే టి ఆర్ ఆర్

చేస్తుందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారాక్ సహాయం పేద కుటుంబా లను ఆదుకోవాలని లక్ష్యంగా పథకాన్ని అందిస్తున్నామని తెలిపారు. అన్ని రంగాల్లో పరిగి నియోజకవర్గాన్ని అభివృధి పథంలో ఉంచడమే లక్ష్యంగా పని చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ , రీజినల్ మేనేజర్, , పరిగి డిఎం, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశు రాం రెడ్డి, కల్కచెర్ల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, జనరల్ సెక్రటరీ హనుమంతు ముదిరాజ్, మండల అద్యక్షులు సురేందర్ ముదిరాజ్, విజయ్ కుమార్ రెడ్డి, అశోక్ కుమార్ వైస్ ఛైర్మెన్ ఆయుబ్, అన్నెం ఆంజనేయులు, చిన్న నర్సింలు, అక్బర్, సర్వర్, ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్లు కుడుముల యాదయ్య, కుర్వ నరేష్ యాదవ్, నాయకులు గనేమోని శ్రీనివాస్, యెజాజ్, మల్లేష్, పెంటయ్య, వీరేష్, పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయిత్‌ల సంక్షేమం కోసం అందరం కృషి చేద్దాం..

## క్యాలెండర్ ఆవిష్కరణలో పలువురు వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్(డిసెంబర్ 29)ః విరశైవ లింగాయిత్‌ల సంక్షేమం కోసం ప్రతిఒక్కరు ముందుకు వచ్చి అభివృద్ధిని సాదించుకుందాం అని పలువురు ప్రతినిధులు వెల్లడించారు. తాండూరు పట్టణంలో ఆదివారం నాడు విరశైవ లింగాయిత్, లింగ బలిజ సంఘం తాండూరు శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెన్న ఈశ్వరప్ప హాజరైనారు. ఈ కార్యక్రమం అతిథులుగా జిల్లా అధ్యక్షులు:పటేల్ ఉదయ్ శంకర్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెకరిటరీ ధర్మిది ప్రభు,గాజుల శాంతుకుమార్, శివకుమార్, తదితరుల ఆధ్వర్యంలో సాగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సంగం అభివృద్ధికి సోదర సంఘాల సహకారం ఎంతో అవసరమని, ఈ ప్రాంతం ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ,ఎంపీ ల ద్వారా ప్రభుత్వ నిధులు సేకరించి కళ్యాణమండపం,కమ్యూనిటీ హాల్ తదితర కార్యక్రమలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు:శివకుమార్, చంద్రకాంత్, నరేష్,పటేల్ విజయ్ కుమార్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే కాలం యువ భారతానిదే...

● బీజేపీ ఇన్‌చార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి/షామిర్ పేట, మేజర్ న్యూస్(డిసెంబర్ 29)ః మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతిని పురస్కరించుకొని మేడ్చల్ నియోజక వర్గం మూడు చింతలపల్లి మండలం జగన్ గూడ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ ఇన్‌చార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ అటల్ జీ పాలన భారతదేశ చరిత్రలో మహోన్నత అధ్యాయంగా నిలిచిందని, ఆయన చేసిన అభివృద్ధి పథకాలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ శారీరక దృఢత్వం కోసం క్రీడల్లో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్‌ను యువత తమ శక్తి, మేధస్సు, సృజనతో మరింత పటిష్ఠం చేయగలదని తెలిపారు. ఘట్కేసర్ మండలం యువతి ప్రపంచంలో అతి పెద్ద 7 పర్వతాల్లో 5 పర్వతాలను అధిరోహించడం గొప్ప స్ఫూర్తిదాయకమని, ఆత్మవిశ్వాసంతో ఎదిగేందుకు ఇది ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధి శ్రీనివాస్, స్థానిక నాయకులు యాదగిరి గౌడ్, నరేందర్ రెడ్డి, జగ్గ రెడ్డి, మహేష్, జగన్మోహన్ రెడ్డి, గ్రామ పెద్దలు, యువత, క్రీడాకారులు పాల్గొన్నారు.




# సాయిగీత ఆశ్రమంలో సర్వదోష నివారణ మహాయజ్ఞం



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29) : గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని సాయిగీతాశ్రమంలో ఆదివారం సర్వదోష నివారణ మహాయజ్ఞం నిర్వహించారు. లోకశాంతికి ప్రతీ ఏడాది డిసెంబరు నెలాఖరి ఆదివారం ఆశ్రమంలో ఈ మహాయజ్ఞాన్ని నిర్వహిస్తారు. కాగా వారం రోజులుగా ఆశ్రమంలో రుద్రహోమం, పంచముఖ ఆంజనేయ హోమం, రుణవిమోచన గణపతి హోమం, సాయిసద్గురు హోమం, శ్రీమహాలక్ష్మీయజ్ఞం, శనిశాంతి హోమం, ఆదిత్య ఆయుష్యహోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం సామూహికంగా భక్తులందరిచే కొబ్బరికాయలు కొట్టించారు. అంతకుముందు సాయికుమార్‌బాబా విశ్వశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడంతో పాటు భక్తులకు ప్రవచనాలు వినిపించారు. ఈ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాజీ కార్మిక శాఖ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ యాదవ్, బీజేపీ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ చిన్నంగి వెంకటేష్, వైస్ చైర్మన్ దామన్న గారి ప్రభాకర్ లతో పాటు ప్రజలు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వాముల సన్నిధానంలో సీఐ సత్యనారాయణ ప్రత్యేక పూజలు



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29) :గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని కండ్లకోట గ్రామంలో మాల ధరించిన అయ్యప్ప స్వాము ల సన్నిధానంలో ఆదివారం మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కండ్లకోయ మాజీ సర్పంచ్ కందాడి నరేం దర్ రెడ్డి, తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ కృష్ణ గౌడ్, రవిందర్ ముదిరాజ్, వ్యవ సాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, యాదయ్య, రాజు, అరవిం ద్ గురు స్వాములు వై.రాజు శ్రీనివాస్ గౌడ్, బాలకృష్ణ, సాయి, ప్రణయ్, అయ్యప్ప స్వామి మాలదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః మండలం పరిధిలోని అన్నసాగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో యువ నాయకులు సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నుంచి చేరిన నాయకులు మహిపాల్ రెడ్డి,సుధాకర్ రెడ్డి సాయి రెడ్డి, చెన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు,ఈ కార్యక్రమంలో యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు నర్సిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో రుణాలు అందించేలా చర్యలు తీసుకోండి

**● రాష్ట్ర వ్యవసాయ మంత్రిని కోరిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ కుల్కచర్ల పిఏసిఎస్ చేర్మెన్ కనకం మొగులయ్య**

కుల్కచర్ల మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): రైతులకు సకాలంలో రుణాలు అందించాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీడైరెక్టర్ కుల్కచర్ల పిఏసిఎస్ చేర్మెన్ కనకం మొగులయ్య రాష్ట్ర వ్యవసాయ మంత్రిని కోరారు. ఆదివారం నగరంలోని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ప్రధాన హైదరాబాద్ జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ నూతన సంవత్సరం 2025 క్యాలెండర్, డైరీ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మలనాగేశ్వర్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సకాలంలో రుణాలు అందించాలని బ్యాంక్ రుణాలపై రైతులకు అవగాహనా పెంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో టిజిసిఏబి చైర్మన్ మార్నెని రవీందర్ రావు, టిజిసిఏబి



రాష్ట్ర వ్యవసాయ మంత్రిని కలిసిన కనకం మొగులయ్య

వైస్ చైర్మన్ ఉమ్మడి రంగారెడ్డి డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ,బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

**సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి**

కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 29):అధికారాన్ని చేజిక్కించుకోవడమే లక్ష్యంగా, అమలుకు సాధ్యం కానీ అనేక హామీలతో ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ ప్రజానీకాన్ని, ఉద్యోగస్తులను మోసం చేసిందని సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి ఆరోపించారు. కడ్తాల్ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక ఉపాధి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల నిరసన సమ్మెకు స్థానిక నాయకులతో కలిసి లక్ష్మీనర్సింహ్మారెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందికి 18వేల500 రూపాయల కనీస వేతనంతో పాటువారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సిబ్బంది ప్రతి ఒక్కరికి 5లక్షల రూపాయల వైద్య భీమా కల్పించాలని, ప్రతినెల సరైన సమయంలో జీతాలు చెల్లించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లక్ష్మీనర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేకాధికారుల పాలనలో పట్టించుకునేవారు కరువై గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ లోపించిందని, ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందితో చర్చలు జరిపి వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించి గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పనులు



గ్రామపంచాయతి కార్మికులకు మద్ధతు తెలుపుతున్న లక్ష్మీనర్సింహ్మారెడ్డి

జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, స్థానిక నాయకులు మంగళపల్లి నర్సింహ్మా, బీఆర్ఎస్ యూత్‌వింగ్ పట్టణ అధ్యక్షుడు కొప్పు కృష్ణ, వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు మాధవులు, మాజీ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు క్యామ వెంకటేష్, నాయకులు రాయికంటి సురేష్, సిద్దిగారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘోర్‌బోలి భాషను రాజ్యాంగంలోని షెడ్యూల్‌లో చేర్చాలి

**ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్**




గిరిజన గర్జన సందర్భంగా పట్టణంలో లంబాడీల భారీ ర్యాలీ

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసరెంబరు29): దేశంలో ఉన్న 15 కోట్ల మంది లంబాడీలు మాట్లాడే ఘోర్‌బోలి బాషను రాజ్యాంగంలోని ఎనమిదవ షెడ్యూల్‌లో చేర్చాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సాయిరాజా ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన గిరిజన గర్జనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గిరిజన గర్జనలో బాగంగా పట్టణంలోని రైల్వేస్టేషన్ నుండి లంబాడీలు భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా పట్టణ ముఖ్య కూడలలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. గిరిజన గర్జన సభలో ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు మాట్లాడుతూ బంజారాలు కొలిచే శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం గుర్తించి ఫిబ్రవరి 15ను సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చే శారు. ముందుగా అసెంబ్లీలో ఘోర్‌బోలి బాషను రాజ్యాంగంలో చేర్చాలని తీర్మాణం చేయాని డిమాండ్ చేశారు. లంబాడీల సంస్కృతి సాంప్ర

దా య ా ల స ం




సమావేశంలో మీడియాతో మాట్లాడుతున్న ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు

కాపాడుకోవాలంటే ఘోర్‌బోరి బాషకు రాజ్యాంగంలో గుర్తింపు దక్కాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో లండాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఆ దిశగా ఎల్‌హెచ్‌పిఎస్ పోరాటం కొనసాగుతుం దన్నారు. అదేవిదంగా లగచర్లలో లంబాడీ బిడ్డల భూములను బలవంతంగా తీసుకోవాలని చూస్తే మరో భూపోరాటం తప్పదని హెచ్చరించారు. గిరిజనులంతా ఐకమత్యంతో ఉంటే ఏదైన సాదించవచ్చని , రాజకీయాల కోసం వర్గాలుగా విడిపోతే అనుకున్న లక్ష్యాన్ని సాదించలేకపోతామన్నారు. ఎన్ని విబేదాలు ఉన్నా రాజకీయాలకు అతీతంగా కలసి ముందుకు పోదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు మిట్టు నాయక్, రాజునాయక్‌లతో పాటు లంబాడి కులసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు చిరస్మరణీయుడు : దుర్గం సాయినాథ్ గౌడ్

**ఘనంగా 153వ జ్ఞానమాల కార్యక్రమం**



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29):కీసర మండలం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో 153వ జ్ఞానమాల కార్యక్రమం ఆదివారం అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్ అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కీసరగుట్ట ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యులు, యువ న్యాయవాది దుర్గం సాయినాథ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు ప్రతి యువతకు దారి చూపిస్తున్నాయి.బాబా సాహెబ్ అంబేద్కర్ గారు ప్రపంచంలోనే శక్తిమంతమైన నాయకులలో ఒకరు అని అన్నారు. మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం సాధించాలని ఆకాంక్షించాల్సిన అవసరం ఉంది” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దుందిగల్ల ప్రసాద్ గౌడ్,దుర్గం శ్రీనాథ్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్, కీసర గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు శీలం మల్లేష్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు చినింగని బాల్ రాజ్, గుండ్లపల్లి మణి గౌడ్, కుమార్, పారుణంది వేణుగోపాల్, శ్యామ్ కుమార్, సంతోష్, శంకరయ్య, గంగి సుధాకర్, గోరంటి ప్రవీణ్, అంబేద్కర్ సంఘం మాజీ కార్యదర్శి దాయర శ్రీనివాస్, బంటు శ్రీనివాస్, రాగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 20వ డివిషన్లో సిసి రోడ్ నిర్మాణ పనులు



శ్రీవిద్య టౌన్షిప్‌లో సిసి రోడ్ నిర్మాణ పనులు.

బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 29): శ్రీవిద్య టౌన్షిప్ కాలనీలో సీసీ రోడ్ నిర్మాణ పనులను ఆదివారం కార్పొరేషన్ మేయర్ పారిజాత ప్రారంభించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి శ్రీవిద్య టౌన్షిప్ కాలనీలో సిసి రోడ్ నిర్మాణ పనులను తెలంగాణ ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నయనా చారి, మనోహర్, గిరి ముదిరాజ్, సుధాకర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బాలమల్లేష్ మృతి.. సిపిఐకి తీరని లోటు...

**● సంతాప సభలో కూనంనేని**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేష్, ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల కృష్ణమూర్తి మృతితో సిపిఐ తీవ్ర ఆవేదనలో ఉంది. వారి మరణం పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంభశివరావు అన్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లా యప్రాల్‌లో జరిగిన సంతాప సభలో బాలమల్లేష్ స్మారక స్థూపాన్ని కూనంనేని సాంభశివరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మృతుల ఆశయ సాధనకు అంకితంగా పనిచేయడం వారికి అర్పించే అసలైన నివాళి. వారి త్యాగాలు, కృషి పార్టీ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, జీవకన్, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు వి.ఎస్. బోస్, నాయకులు కాంతయ్య, పుట్టా లక్ష్మణ్, జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి ఉమా మహేష్, దశరథ్, సహదేవ్, శంకర్, రచ్చ కిషన్, జంగయ్య, కృష్ణా, నిమ్మల నరసింహ, లక్ష్మి, దివంగత బాలమల్లేష్ సతీమణి వందన తదితరులు పాల్గొన్నారు.మృతుల త్యాగాలకు నివాళిసభలో పాల్గొన్న పార్టీ శ్రేణులు భావోద్వేగానికి లోనయ్యారు. మృతుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. పార్టీకి వీరి సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని, సిపిఐ శ్రేణులు స్మరించుకున్నారు.



## శ్రీరేణుక ఎల్లమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): మండలం ముద్దాయిపేట్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, మాజీ కోఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఇందూరులో ఐపిఎల్ వేలం పాట

● దేశవాళీ ఐపిఎల్ తరహాలో వేలం పాట ● వేలం పాటలో పాల్గొన్న నాలుగు ఫ్రాంచైజ్ టీమ్స్



పెద్దెముల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 29)ః మండలంలోని ఇందూరు గ్రామంలో ప్రతి సంవత్సరము సంక్రాంతి సెలవు దినాల్లో ఇందూర్ ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలను గ్రామ యువకులు, గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా ఈ సంవత్సరం కొత్తగా దేశ వాలి ఐపిఎల్ తరహాలో... గ్రామంలో ఇందూర్ ప్రీమియం లీగ్ (ఐపీఎల్) మేనేజ్మెంట్ ః. వెంకటేష్, బాలు యాదవ్, వి మహేష్, నవీన్ చంటి ఇందూర్ క్రికెట్ అసోసియేషన్ గా ఎన్నుకున్నారు. ఈ ఐపీఎల్ మేనేజ్మెంట్ మాట్లాడుతూ... నాలుగు ఫ్రాంచైజీలు టీమ్స్ ముందుకు రావడం జరిగింది. 1, ఆర్‌సిబిఎస్. ఓనర్స్ రమేష్, బాలు, చంటి, సునీల్. 2,రాయల్ వారియర్స్, ఓనర్స్ వి మహేష్, రామ్ .3,సన్రైజర్స్ ఇందూర్స్, ఓనర్ ప్రదీప్, వసంత్.4 ,ఎస్ఎస్ బ్రదర్స్. ఓనర్స్ శ్రీకాంత్, హైమద్. ఒక్కొక్క టీం రూ. 25000 తమకు నచ్చిన ప్లేయర్లను ఈ ఆక్షన్ లో నాలుగు టీమ్స్ ఒక్కొక్క ప్లేయర్స్ ని 1000 రూపాయలు మొదలుపెట్టి, 7000 వరకు కొనుగోలు కొనుగోలు చేసుకున్నారు. ఈ టోర్నమెంట్ లో రూల్స్ ఐపీఎల్ తరహా లోనే అవుటర్స్ ని (వేరే ప్రాంతాల వారిని హైదరాబాద్, తాండూర్, వికారాబాద్) ప్రతి టీంలో 4 తీసుకొని ఇద్దరినీ ఆడించడం జరుగుతుంది.ప్రతి టీం వారు డ్రెస్ కోడ్ ఉంటుందాని ఐపీఎల్ టీమ్ మేనేజ్మెంట్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, సీనియర్ ప్లేయర్స్ బాలు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, రామ్ చందర్,ఆటో అప్పి, రమేష్, హైమద్, బాలు, నరసింహారెడ్డి, భాస్కర్, నవీన్, మహేష్, తరుణ్, సునీల్ మొదలగు వారు పాల్గొన్నారు.

### సత్యనారాయణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్

# 2025 క్యాలెండర్ ఆవిష్కరణ




కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్య నారాయణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2025 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ, "కాలనీల అభివృద్ధి కోసం మున్సిపాలిటీ అన్ని విధాల సహకరించేందుకు సిద్ధంగా ఉంది" అని చెప్పారు. వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, "కాలనీ అభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, కాలనీ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు అన్నమరాజు శ్రీనివాస్, ట్రెజరర్ పుండరీకం తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

● జాం రవి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః మూడు చింతలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జాం రవి అయ్యప్ప స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఆదివారం మూడు చింతలపల్లి గ్రామానికి చెందిన 50 మంది అయ్యప్ప స్వామి భక్తులు శబరిమలై యాత్ర కోసం బయలుదేరి వెళ్లారు. భక్తులకు మాజీ సర్పంచ్ జాం రవి ఘనంగా సన్మానం చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల సంకల్పాన్ని ప్రశంసిస్తూ, వారి యాత్ర విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున గ్రామస్థులు హాజరై భక్తుల యాత్రకు మద్దతు తెలిపారు. గ్రామ ప్రజల ఐక్యతను, భక్తి భావాన్ని ప్రతిబింబించేలా ఈ యాత్ర నిర్వహణ నిలిచింది



శబరిమలైకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

### ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా

# నూతన బస్సు ప్రారంభం

● మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్



నూతన బస్ ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా నూతన బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం పరిగి, నవాబ్ పెట్, మహబూబ్ నగర్ బస్సును ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో అన్ని రకాల సదుపాయాలు సమకూర్చడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

## శివ చరణ్ రెడ్డిని కలిసిన బొక్క సంజీవరెడ్డి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 29):తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన శివ చరణ్ రెడ్డిని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మక్ అజయ్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్, ఉపాధ్యక్షులు అంజన్ గౌడ్, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ నాయకులు రఫీయుదిన్, కృష్ణ, నితీష్ రెడ్డి, దిలేప్, దామోదర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

బొంరాస్‌పేట్, డిసెంబరు 29 (మేజర్‌న్యూస్): బొంరాస్‌పేట్, దుద్యాల మండల కేంద్రాల్లో సోమవారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నియోజకర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి పంపిణీ చేయనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్, ఆవుటి శేఖర్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, తహసీల్దార్ కిషన్ పాల్గొని చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.




నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నుకోబడిన భూమన్న పరశురాం రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియచేసిన సినీ హీరో విజయ్ భాస్కర్. దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 29)ః

## జనవరి 1న "విశ్వ కల్యాణ మహోత్సవం.."

ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : విశ్వ విరాట్ విశ్వకర్మ పరమేశ్వరులు విశ్వ సృష్టి కర్త వారి విశిష్టతను విశ్వవ్యాప్తం చేయాలన్న దృఢ సంకల్పంతో ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, సహస్ర మహోత్సవ సామ్రాట్ శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి వారి సారథ్యంలో విశ్వ కళ్యాణ మహోత్సవాన్ని 2025 జనవరి 1న వరంగల్ జిల్లా కేంద్రంలో గల భద్రకాళీ మాత ఆలయ సమీపానగల శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవాలయ ప్రాంగణంలో వైభవంగా నిర్వహించనున్నట్లు శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, విశ్వ కళావిరాట్ డా. శాంతి కృష్ణ ఆచార్య తెలియజేసారు. పంచ వేదాలు, ఉపనిషత్తుల సారాంశ ఆధారంగా సమస్త మానవాళితో పాటు సృష్టిలోని అన్ని జీవ, నిర్జీవ రాశులను, పంచభూతములను, సమస్త దేవతలను, అండ, పిండ, అఖిలాండకోటి బ్రహ్మాండన్నంతయునూ, సృష్టించిన వారు విరాట్ విశ్వకర్మ పరమేశ్వరుల వారు ఇట్టి సత్యత్వాన్ని ప్రపంచంలోని అన్ని జాతులు, అన్ని మతాలవారు, సమస్త మానవాళి తెలుసుకోవలసిన అవసరం ఎంతో ఉందని డా. శాంతి కృష్ణ ఆచార్య అన్నారు. మానవ నాగరికత మొదలైన నాటి నుంచి నేటి వరకు విశ్వకర్మజాతీయులు జన జీవన విధానాలకు అందిస్తున్న అనేక రకాల సేవలను మరింత బలోపేతంచేసి మానవ మనుగడకు మార్గదర్శకమైన విశ్వకర్మలకు పూర్వ వైభవం తెచ్చే విధంగా వారికి మనోధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం కోసం... మహోన్నతమైన ఈ "విశ్వ కళ్యాణ మహోత్సవాన్ని" జనవరి 1, 2025 రోజున వరంగల్ లోని భద్రకాళీ మాత ఆలయ సమీపానగల శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవాలయ ప్రాంగణములో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. లోక కళ్యాణార్థం... ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ... అన్ని దేశాల ప్రజలు విభేదాలు విస్మరించి ఒకరిపై ఒకరు పరస్పర అభిమానాలతో, అన్యోన్యతతో, సమైక్యతతో సమస్త జనులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సత్ సంకల్పంతో విశ్వ సృష్టికర్త విరాట్ విశ్వకర్మ పరమేశ్వరులవారిని ధ్యానిస్తూ వేద పండితులు, దేవ బ్రాహ్మణులైన విశ్వబ్రాహ్మణ పండితోత్తముల నేతృత్వంలో ఈ విశ్వ కళ్యాణ మహోత్సవాలను.. మహా వైభవంగా జరిపించబోతున్నట్లు ఆయన తెలిపారు.

# పేదవారికి ఉన్నత విద్య

## అందించడమే యం.వి ఫౌండేషన్ లక్ష్యం

● యం.వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ శాంతా సిన్హా




వికారాబాద్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 29)ః

పేద వారికి ఉన్నత విద్యను అందించడమే లక్ష్యంగా ఎం.వి(మామిడిపూడి వెంకట రంగయ్య )ఫౌండేషన్ పని చేస్తుందని ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ప్రొఫెసర్ శాంతా సిన్హా అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని తేజ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో ఎం.వి ఫౌండేషన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళ నానికి భారీ సంఖ్యలో ఫౌండేషన్‌లో చదువుకున్న వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....పేద వారికి తన వంతు సహాయంగా విద్యను అందిస్తే,వారు ఉన్నత లక్ష్యాలకు చేరుకొని మరింత మందికి సహాయం చేస్తారని చెప్పారు. ఏం.వి ఫౌండేషన్ 1981 నుంచి ఫౌండేషన్ సేవలు అందిస్తున్నామని అన్నారు.ప్రతి ఒక్కరూ ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించా మని అన్నారు.ఎంతో మంది ఈ సంస్థలో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉండటం సంతోషామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నాదనాలోగ భరతనాట్యం డాన్స్ స్కూల్ 8వ వార్షికోత్సవం

## సాంప్రదాయ నృత్య ప్రదర్శనలతో మనసులు గెలుచుకున్న విద్యార్థులు













కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29):దమ్మాయిగూడ నాదనాలోగ భరతనాట్యం డాన్స్ స్కూల్ వారి 8వ వార్షికోత్సవం నాగారంలోని స్టార్ కన్వెన్షన్ హాల్‌లో శనివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిధులుగా కందుకూరి వరలక్ష్మి (ప్రిన్సిపాల్, అనమాచార్య ప్రభుత్వ సంగీత, నాట్య కళాశాల), కె. స్నేహ రామచందర్ (నాట్య పరిమల), నటరాజ్ మాస్టర్ (ప్రసిద్ధ నృత్యకారుడు), కౌన్సిలర్ ముప్పా శ్రీలత రామారావు, శ్రీనివాసులు (తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్) హాజరయ్యారు.సాంస్కృతిక వారసత్వ సంరక్షకురాలు కందుకూరి వరలక్ష్మి మాట్లాడుతూ, “లక్ష్మిప్రియ గారి అంకితభావం మరియు విద్యార్థుల ప్రతిభ మన కళా సంపదకు వెలుగునిస్తోంది. ఇలాంటి కార్యక్రమాలు మన సాంప్రదాయ కళలను ప్రోత్సహించేందుకు దోహదపడతాయి” అని పేర్కొన్నారు.నాట్య పరిమల కె. స్నేహ రామచందర్ మాట్లాడుతూ, “ప్రతీ నృత్యంలో కనిపించిన నైపుణ్యం గురువు అంకితభావానికి అద్దం పడుతోంది. ఈ విజయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గురువులందరి పాత్ర ఎంతో ముఖ్యమైనది” అని అన్నారు.

నాట్య కవలపిట్ట నటరాజ్ మాస్టర్ వ్యాఖ్యానిస్తూ, “విద్యార్థుల అంకితభావం అద్భుతం. వారి ప్రతిభ మన భరతనాట్య భవిష్యత్తుకు ఆశాజనకంగా కనిపిస్తోంది. వారి భవిష్యత్తు మరింత వికసించాలని కోరుకుంటున్నాను” అని అన్నారు.కౌన్సిలర్ ముప్పా శ్రీలత రామారావు మాట్లాడుతూ, “నాదనాలోగ సంస్థ మన కళల పరిరక్షణలో ఎంతో గొప్ప సేవ చేస్తోంది. భవిష్యత్తులో మరింత విజయాలు సాధించాలి” అని అన్నారు.తెలుగు సాహిత్య సేవకుడు శ్రీనివాసులు వ్యాఖ్యానిస్తూ, “ఈ కళా శిక్షణ ద్వారా యువతలో భరతనాట్యం పట్ల ఆసక్తి పెరుగుతోంది. విద్యార్థులు మరియు తల్లిదండ్రుల అంకితభావం అభినందనీయం” అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా విద్యార్థులు మల్లారి, తోడయమంగళం, పుష్పాంజలి, పీకాక్ డాన్స్, కవడీ డాన్స్ వంటి సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు. ఈ వేడుకలో 400 మందికి పైగా ప్రేక్షకులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. గురువు లక్ష్మిప్రియ విద్యార్థుల నైపుణ్యాన్ని తీర్చిదిద్దడంలో అద్భుతమైన పాత్ర పోషించారు.

# గండి చెరువు యూటీఎంలో అసాంఘీక కార్యకలాపాలకు చెక్

**● కీసర సీఐ వెంకటయ్య హెచ్చరిక ● మద్యం, అసభ్య చర్యలకు తావు లేకుండా కఠిన చర్యలు**



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): యాద్గార్పల్లి గ్రామ పరిధిలో గండి చెరువు అండర్ ది మూన్(యూటీఎం) వద్ద అసాంఘీక కార్యకలాపాలకు చెక్ పెట్టడానికి కీసర సీఐ వెంకటయ్య చట్టపర మైన కఠిన చర్యలు చేపట్టారు. ఇన్‌స్టా గ్రామ్, యూట్యూబ్‌లలో అండర్ ది మూన్ పేరిట చెరువును పర్యాటక ప్రాంతంగా ప్రచారం చేస్తూ, యువత రాత్రివేళల్లో మద్యం సేవించి అసభ్య కార్యక్రమాలకు పాల్పడుతున్న విషయం వెలుగులోకి రావడంతో పోలీసులు వెంటనే స్పందించారు.

**వీడియోల తొలగింపు, పార్క్ మూసివేత:**




సమస్యపై కీసర సీఐ వెంకటయ్య 24 గంటల్లోపే ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వీడియోలను తొలగించే చర్యలు చేపట్టారు. అలాగే, అడ్వెంచర్ పార్క్‌కు ఎలాంటి అనుమతులు లేవని ధ్రువీకరించిన డిప్యూటీ ఫారెస్ట్ ఆఫీసర్, ఆ పార్క్‌ను మూసివేశారు.



అండర్ ద మూన్ పేరుతో చలామణిగా గండి చెరువు ప్రాంతం

**హెచ్చరిక బోర్డులు:**

గండి చెరువులో మద్యం సేవించడం, ధూమపానం, మారకద్రవ్యాల వినియోగం నిషేధమని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

**సీఐ వెంకటయ్య యువతకు స్పష్టమైన హెచ్చరిక :**



“గండి చెరువులో అసాంఘీక చర్యలకు తావు లేదు. పర్యావరణ పరిరక్షణకు యువత బాధ్యతగా వ్యవహరించాలి” అని సీఐ వెంకటయ్య ఘాటుగా హెచ్చరించారు.

**ప్రజల ప్రశంసలు:**

యాద్గార్పల్లి గ్రామ ప్రజలు, సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ అధ్యక్షుడు గాలిగల్ల సాయిబాబా కీసర పోలీసుల చర్యలను ప్రశంసిస్తూ, “పర్యావరణ పరిరక్షణలో కీసర సీఐ వెంకటయ్య తీసుకున్న చర్యలు ఆదర్శనీయమైనవి. ఇలాంటి చర్యలు ప్రతి ప్రాంతంలో తీసుకోవాలి” అన్నారు.ఇకపై గండి చెరువు వద్ద అసాంఘీక చర్యలకు పూర్తిగా ఫుల్‌స్టాప్ అని కీసర పోలీసులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని యువతను హెచ్చరించారు.

# గీతం పాలక మండలి సభ్యులుగా ఇద్దరు మహిళా నాయకులు

## స్వాగతించిన గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గాంధీ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ (గీతం) పాలక మండలి (గవర్నింగ్ బాడీ) సభ్యులుగా ఇద్దరు ప్రముఖ మహిళా నాయకులు జస్టిస్ కె.విజయలక్ష్మి, పద్మజ చుండూరు చేరినట్టు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ వ్యూహాత్మక చర్య విశ్వవిద్యాలయం యొక్క వైవిధ్యం, మహిళా ప్రాతినిధ్యం, దాని నాయకత్వ నిర్మాణంలో చేర్చడం పట్ల అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతోంది.

జస్టిస్ కె.విజయలక్ష్మి : ప్రముఖ న్యాయమూర్తి

జస్టిస్ కె.విజయలక్ష్మి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల హైకోర్టులలో న్యాయమూర్తిగా పనిచేసిన అనుభవంతో గీతం పాలక మండలిలో చేరారు. ఆమె విశిష్టమైన కెరీర్ లో రెండు రాష్ట్రాలలో ప్రభుత్వ న్యాయవాదిగా కూడా సేవలందించారు. మధ్యవర్తిత్వ వ్యవహారాలలో నిపుణురాలిగా ప్రసిద్ధి చెందిన జస్టిస్ లక్ష్మి, తన న్యాయపరమైన చతురతతో విశ్వవిద్యాలయ పాలనను గణనీయంగా మెరుగుపరచగలరని అభిలషిస్తున్నారు.పద్మజ చుండూరు: ఫైనాన్షియల్ సర్వీసెస్ నిపుణురాలు: పద్మజ చుండూరు మనదేశంతో పాటు అమెరికాలో కూడా ఆర్థిక సేవల రంగంలో 37 ఏళ్లకు పైగా విస్తృత అనుభవాన్ని కలిగి ఉన్నారు. ఎన్ఎస్ డీఎల్, ఇండియన్ బ్యాంక్ వంటి గౌరవప్రదమైన సంస్థలలో క్రియాశీల భూమిక పోషించడంతో పాటు, ఆర్థిక వ్యవహారాలలో వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు. డిజిటల్ బ్యాంకింగ్, కార్పొరేట్ గవర్నెన్స్, నాయకత్వంలో ఆమె లోతైన నైపుణ్యం గీతంకు అమూల్యమైనది. జస్టిస్ లక్ష్మి, పద్మజలను పాలక మండలిలో చేర్చుకోవడం గీతం కమ్యూనిటీకి సాధికారత కల్పించే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తోంది. వారి నాయకత్వం, అంతర్దృష్టులు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందిని వారి సంబంధిత రంగాలలో రాణించేలా ప్రేరేపిస్తాయని భావిస్తున్నారు. గవర్నింగ్ బాడీ సమావేశంలో కొత్త సభ్యులకు గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ ఘనస్వాగతం పలికారు. ‘జస్టిస్ లక్ష్మి, పద్మజలు బోర్డులో ఉండటం గౌరవంగా భావిస్తున్నాం. వారి ఉనికి నిస్సందేహంగా మా విశ్వవిద్యాలయం యొక్క నిర్ణయాత్మక ప్రక్రియను సుసంపన్నం చేస్తుంది.